చేసే పని మంచిదైతే
చాలు. అదే నిన్ను
గొప్పవాడిని చేస్తుంది
- రస్సెల్

netisudiksha.online

# నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న నేటి సుదీక్ష దినపత్రికలో,బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 7288033333

హనుమకొండ సంపుటి 01 సంచిక 52 శుక్రవారం ,జూలై 10, 2026, పేజీలు - 4 వెల : 2.00 PRGI NO : TGTEL/26/A3170

## హైదరాబాద్ సేఫ్ ప్లేస్ అందుకే
# పెట్టుబడులు వస్తున్నాయి




**హైదరాబాద్ :**ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విషం చిమ్మడం ఆపి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిత వుపలికారు. కాలుష్యపు కోరల నుంచి నగరాన్ని రక్షించేందుకు పరిశ్రమల్ని ఓఆర్ఆర్ వెలుపలకు తరలిస్తామని పునరుద్ఘాటి ంచారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం షాబాద్ మండలం సీతారాంపురంలో ప్రీమియర్ ఎనర్జీస్ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి శ్రీకారంచుట్టారు. పరిశ్రమల అవసరాలకు అనగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉండాలని సీఎం ఆకాంక్షిం చారు.కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు వేధిస్తున్నాయి : భద్రత ఉండే చోటే ఎక్కువ పెట్టుబడులు వస్తాయన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ అందుకు అత్యంత అనుకూల ప్రదేశమని అభివర్ణించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని షాబాద్ మండలం సీతారాంపురంలో ప్రీమియర్ ఎనర్జీస్ యూనిట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని అభినందించారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందు ఉన్నప్పటికీ కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు వేధిస్తున్నాయని వాటి శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలతో ముందుకెళుతోందని సీఎం వివరించారు.ప్రజల త్యాగాల వల్లే పరిశ్రమలు : 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతీ సంవత్సరం 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారన్న ఆయన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలని కోరారు. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు.

## ఎల్‌నినోపై సర్కార్
# అప్రమత్తం.





**హైదరాబాద్, జులై 9:** ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. (గురువారం) సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లాల వారీగా కార్యాచరణకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఆం దోళన చెందవద్దని అన్నారు. ప్రతి పరిస్థితినీ ప్రభుత్వం పర్యవేక్షి స్తోందన్నారు. గ్రామసభల ద్వారా ఎల్‌నీనోపై చైతన్యం కల్పిస్తామన్నారు. శాస్త్రవేత్తల సూచ నలతో పంటల ఎంపిక చేసుకోవాలని, ప్రతి రైతుకు సాంకేతిక సలహా లు ఇవ్వనున్నట్లు తెలి పారు.రిజర్వాయర్ల నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి తెలిపారు. సాగునీటి వినియోగం శాస్త్రీయంగా నిర్వహిస్తా మన్నారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోను న్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో నిరంతరం సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వదంతులను నమ్మొద్దని.. అధికా రుల సూచనలు పాటించాలని రైతులకు సూచిం చారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వర్చువల్‌గా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.

## కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి
# ఒక్క రూపాయి ఇవ్వలేదు




**ఖమ్మం జిల్లా, జులై 9 :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కవ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాథపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు.పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమిది ఎకరాల చొప్పున పూర్తిస్థాయిలో అందరికీ రూ.8759 కోట్లు ఇచ్చామని వెల్లడించారు. రైతు ఆశీర్వాద సభలో మరో రూ.1900 కోట్లు రైతు భరోసాకు తొమ్మిది ఎకరాల నుంచి యాభై ఎకరాల వరకూ విడుదల చేయనున్నామని తెలిపారు. అన్నదాతలు రైతు ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## 'గొప్పగా ఎదగండి, ఎక్కువ విజయాలు సాధించండి'




**న్యూ ఢిల్లీ :**గొప్పగా ఎదగండి, ఎక్కువ విజయాలు సాధించండి' అంటూ మెల్‌బోర్న్‌లోని ప్రవాస భారతీయులకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఒక లక్ష్యం పూర్తయితే మరో సంకల్పం తీసుకని ముందుకెళ్లాలని తెలిపారు. ప్రపంచంలో వేగవంతమైన ఆర్థిక వ్యవస్థతో భారత్ వేగంగా అడుగులో వేస్తోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఎదుగుతుందని పేర్కొన్నారు. చంద్రయాన్ ద్వారా తొలిసారి చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టామని, అంతరిక్షంలోకి గగన్‌యాన్ పంపేందుకు భారత్ సిద్ధమవుతోందని తెలిపారు. అలాగే, భారత్ సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటుకు సిద్ధమవుతోందని మోదీ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన మెల్‌బోర్న్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమ ంలో ఈ మేరకు ప్రసంగించారు.

## భూవివాదాలు లేని రాష్ట్రంగా
# తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం




**నంద్యాల జిల్లా :**రౌడీలు, సంఘ విద్రోహ శక్తులను ఎవరూ ప్రోత్సహించవద్దని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. గత పాలకులు చేసిన పాపాలు ప్రజల పాలిట శాపాలుగా మారాయన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో పర్యటించిన సీఎం రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసినట్టు తెలిపారు."ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం ఉండాలి. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నాది. తిరుపతి జిల్లా శెట్టిపల్లిలో, గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో 70 ఏళ్ల నాటి సమస్యలు పరిష్కరించాం. భూముల వివరాలన్నీ మీ సమక్షంలోనే పొందుపరుస్తున్నాం. దళారీ వ్యవస్థకు చోటు లేకుండా గ్రామసభల్లోనే పుస్తకాలిస్తున్నాం. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా చేయాలన్నదే మా లక్ష్యం. 6,887 గ్రామాల్లో సర్వే చేశాం, 29,04,000 పాస్ పుస్తకాలిచ్చాం. క్యూఆర్ కోడ్‌లో రికార్డులన్నీ స్పష్టంగా ఉంటాయి. డోన్‌లో ఎన్నో ఏళ్లుగా వక్ఫ్‌భూములు సాగు చేసుకుంటున్న 784 మంది రైతుల సమస్య పరిష్కరించాం.రౌడీలు, సంఘ విద్రోహ శక్తులను ఎవరూ ప్రోత్సహించవద్దు. కుల, మతాలను విభజించడానికి వీల్లేదు. రావణ్ అనే వ్యక్తి పురాణాలను దూషించాడు. రాముడు, సీతపై నీచంగా మాట్లాడాడు. తీవ్రవాదాన్ని, పాకిస్థాన్‌ను సమర్థించాడు. ఇలాంటి వాళ్లకు గొడ్డలిపార్టీ ఆర్థికసాయం చేసింది. రాష్ట్రంలో వింత ప్రవర్తన కలిగిన కొందరు వ్యక్తులున్నారు. ఆస్తి కోసం తల్లిని హింసిస్తున్నారు. ఓట్ల కోసం చనిపోయిన తండ్రికి పూజలు చేస్తున్నారు. తల్లిని గౌరవించలేని వ్యక్తి మనకు అవసరమా? తల్లులంటే గౌరవం ఉండాలనే, తల్లికి వందనం తీసుకొచ్చా.గొడ్డలి పార్టీ విసుగు, విరామం లేకుండా కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది. కులం, మతం, ప్రాంతాల వారీగా ముక్కలు చేసే కుట్రకు పాల్పడుతోంది. రాయలసీమలో ముఠాలు లేకుండా చేసింది టీడీపీనే. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణగా ఉండాలి. ఆడబిడ్డలు స్వేచ్ఛగా తిరగాలి. మత విద్వేషాలు రెచ్చగొట్టడం, మనోభావాలు దెబ్బతీయడం మంచిదికాదు. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరిరోజు అని మళ్లీ హెచ్చరిస్తున్నా" అని చంద్రబాబు అన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం
# మీడియా కృషి చేయాలి



**హనుమకొండ, జులై 9 :**
డ్రగ్స్ నిర్మూలనను ప్రజా ఉద్యమంగా మార్చడంలో మీడియా కీలక భాగస్వామిగా ఉండాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుకా) సూచించారు. మత్తు పదా ర్థాల దుష్పరిణామాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో నిరంతర అవగాహన కల్పించడంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటిని, ప్రతి గ్రామాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పుకొచ్చారు. (గురువారం) హనుమకొండలో గవర్నర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మీడియాతో మాట్లాడారు.మీడియా నిర్మాణాత్మక పాత్ర పోషించాలి..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా మీడియా నిర్మాణాత్మక పాత్ర పోషించాలని గవర్నర్ సూచించారు.అవగాహన పెంచేందుకు మీడియా నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు.

## మూసీ పునరుజ్జీవన పనులకు గ్రీన్ సిగ్నల్.. రూ.7,345 కోట్ల
# ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం



**హైదరాబాద్, జులై 9:** మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలి దశ పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జోన్-1ఏ, జోన్-1బీ ప్రాధాన్య కారిడార్లలో మూసీ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.20 కి.మీ., ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11.80 కి.మీ. మేర అభివృద్ధి పనులు కొనసాగనున్నాయి. మొత్తం 21 కి.మీ. ప్రాధాన్య స్ట్రెచ్‌లో జరుగనున్నాయి.భూసేకరణ వ్యయం మినహా రూ.7,345.12 కోట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో ఏడీబీ నుంచి రూ.4,500 కోట్ల రుణాన్ని తీసుకోనుండగా.. మిగతా రూ.2,845.12 కోట్లు ఎవీణూ లేదా ు+××జ నుంచి రుణం తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ పనులను ఈపీసీ విధానంలో నిర్వహించనున్నారు. ప్రాజెక్టు పర్యవేక్షణకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ(ూవీజ) నియామకానికి సర్కార్ ఆమోదం తెలిపింది. చేపట్టాలని ఎమ్ఆర్‌డీసీఎల్()కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది

## పోక్సో కేసులో బండి భగీరథ్‌కు
# హైకోర్టు బెయిల్






**హైదరాబాద్, జులై 9 :** పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్‌కు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష పూచీకత్తుతో పాటు కోర్టు నిర్దేశించిన షరతుల మేరకు బెయిల్ మంజూరైంది. ఈ కేసు విచారణ కొనసాగుతున్న నేపథ్య ంలో న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసు విచారణ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన సాక్షులను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభావితం చేయరాదని బండి భగీరథ్‌ను ఆదేశించింది. అలాగే విచారణకు అవసరమైన సమయంలో దర్యాప్తు అధికారులతో పూర్తిగా సహకరిం చాలని సూచించింది.పోక్సో చట్టం కింద నమోదైన ఈ కేసు ప్రస్తుతం విచారణ దశలో ఉండగా, బెయిల్ మంజూరు సందర్భంగా న్యాయస్థానం పలు షరతులను విధించింది. వాటిని ఉల్లంఘించిన పక్షంలో బెయిల్ రద్దు చేసే అవకాశం ఉంటుందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ కేసుకు సంబంధించిన రి విచారణ న్యాయస్థానంలో కొనసాగనుంది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా సమర్ధవంతంగా అమలు చేయాలి

**- ప్రతి రంగంలో నాణ్యత, పారదర్శకత, సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వాలి: రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా**




**హనుమకొండ, జూలై 09 (సుదీక్ష న్యూస్) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేసి వాటి ప్రయోజనాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర గవర్నర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం వందే మాతరం, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు.ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల చారిత్రక నేపథ్యం, అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, వైద్య--ఆరోగ్య సేవలు, వ్యవసాయం, మౌలిక వసతులు, ఇతర కీలక అంశాలపై జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరిం చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపడుతున్న భద్రత తదితర చర్యలను పోలీస్ కమిషనర్ శ్వేత వివరించారు.సమీక్ష సందర్భంగా టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం అమలు, టీబీ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, స్క్రీనింగ్ క్యాంపులు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, పల్స్ పోలియో కార్యక్రమం అమలు తీరుపై గవర్నర్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకు న్నారు.ఈ సందర్భం గా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ, టీబీ నిర్మూలనకు మరింత పటిష్ట చర్యలు చేపట్టాలని, విస్తృత స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వ్యాధి నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం వంద శాతం లక్ష్యంతో అమలయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులతో అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించామని పేర్కొన్న గవర్నర్, పరిపాలనలో ఎదురయ్యే చిన్నచిన్న లోపాలను ఎప్పటికప్పుడు సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. జిల్లాల అభివృద్ధికి జిల్లా పరిపాలన, పోలీసు శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.సమీక్షలో సమర్పించిన వివరాలను పరిశీలిస్తే ప్రతి రంగంలో మరింత నాణ్యత, సామర్థ్యం పెంచుకునే అవకా శం ఉందని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొ న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్న గవర్నర్, ఈ ప్రాంతం పత్తి సాగుకు ప్రసిద్ధి చెందినందున రైతులను అధిక ఆదాయం వచ్చే పంటల సాగు, విలువ ఆధారిత వ్యవసాయం వైపు ప్రోత్సహించాలని సూచించారు.పాలనలో పారదర్శకత అత్యంత కీలకమని, పారదర్శక వ్యవస్థ వల్ల ప్రజలకు, రైతులకు, ప్రభుత్వానికి సమానంగా ప్రయోజనం కలుగుతుందని అన్నారు.ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధస్సు (Artificial Intelligence - AI) యుగంలోకి అడుగుపెట్టిందని పేర్కొంటూ, ఏఐ అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తోందన్నారు. భవిష్యత్తులో కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, దానిని భయపడాల్సిన అవసరం లేదని, ఏఐని మనిషి సృష్టించాడనే విషయాన్ని గుర్తుంచుకొని, దానిని సమర్థవంతమైన సాధనంగా ఉపయోగించుకుని పరిపాలన, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచుకోవాలని సూచించారు.ప్రతి శాఖ సమన్వయంతో, ప్రతి రంగానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని గవర్నర్ పేర్కొన్నారు.




హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా అమలు చేస్తున్న తీరును ఆయన అభినందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని అన్నారు.రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచనలు, సలహా...

# వృద్ధుల ఆరోగ్యం పట్ల ప్రణామ్ డే కేర్ సెంటర్ శ్రద్ధ: లవకుమార్ రెడ్డి







**జనగామ, జూలై 9 :** వృద్ధుల ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చేయరాదని..ప్రముఖ వైద్యులు... రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా చైర్మన్ డా. లవకుమార్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రం ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో గురువారం నిర్వహించిన... ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్న పరశురాములు అధ్యక్షతన... జరిగిన ఆరోగ్య అవగాహన సదస్సులో లవకుమార్ రెడ్డి మాట్లాడుతూ... వయో వృద్ధుల సౌకర్యార్థం ప్రతి వారం ఒకప్రత్యేక వైద్య నిపుణుచే పరీక్షా శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గురువారం రోజున శిబిరంలో పాల్గొన్న ప్రముఖ నరాల వాద్యులు డా. కె. రంజిత్ కుమార్ మాట్లాడుతూ... వయోవృద్ధులు ప్రత్యేకించి షుగర్ వ్యాధి ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మధుమేహం ఎగుడు దిగుడు జరిగే సందర్భాలలో నరాలకు సంబంధించిన వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని అన్నారు. శిబిరంలో పాల్గొన్న 36 మంది వయోవృద్ధులకు పరీక్షలు నిర్వహించి సలహాలు ఇచ్చి అవసరార్ధులకు మందులు కూడా ఉచితంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా పలువులు వయో వృద్ధులు మాట్లాడుతూ... డే కేర్ సెంటర్ నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు అల్లాడి ప్రభాకర్ రావు, గాదె క్యాథరిన్, డా. చంద్రగిరి రాజమౌళి, పేర్వారం ప్రభాకర్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు పెద్ది హరిబాబు, జగదీశ్వర చారి, డా. జి. సీతారాం, ఎల్. శంకర్లింగం, కీర్తి నర్సయ్య, అల్లాడి మోహన్ రావు, మంగ బిక్షపతి, నీల మధుసూదన్, నీల వెంకటేశ్వర్లు, జిల్లా నారాయణ, మల్లం ప్రసాద్, చేటిపల్లి ఉమ, కన్న సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా పక్షాన డా. రంజిత్ కుమార్ ను సన్మానించారు.

# వ్యవసాయం, సాగునీరు, వర్షపాతం పరిస్థితులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్






**మెదక్,జులై,9,()** సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో నీటి నిల్వలు, ఖరీఫ్ పంటల ప్రణాళికపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ , ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మిషన్ భగీరథ ఇంట్రా నాగభూషణం ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,జూలై 9 నాటికి రాష్ట్రంలో 15 శాతం వర్షపాతం లోటు నమోదైందన్నారు.14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 19 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు.కృష్ణా బేసిన్‌లో గతేడాదితో పోలిస్తే నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, ఇప్పటివరకు ఎగువ రాష్ట్రాల నుంచి ఎలాంటి ప్రవాహం రాలేదన్నారు.ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో తాగునీటికి మాత్రమే సరిపడా నీరు అందుబాటులో ఉందన్నారు. గోదావరి బేసిన్‌లోని ఎస్సారెస్పీ, నిజాంసాగర్, సింగూరు, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులకు ఇప్పటివరకు వరద రాలేదని, వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాల అవకాశాలు లేవని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు.నిపుణుల అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో ఆగస్టులో మాత్రమే సాధారణానికి సమీపంలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జూలైలో 25 శాతం, ఆగస్టులో 9 శాతం, సెప్టెంబరులో 42 శాతం, అక్టోబరులో 55 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వచ్చే వరదలపైనే కృష్ణా, గోదావరి ప్రాజెక్టులు నిండే పరిస్థితి ఆధారపడి ఉందని, ఆ అవకాశాలు కూడా పరిమితంగానే ఉన్నాయని తెలిపారు.గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో సాగునీటి విడుదలకు ప్రణాళికలు లేవని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని మంత్రి ఆదేశించారు.దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల పరిధిలో సాధ్యమైన మేరకు నీటిని తరలించి చెరువులు, కుంటలు నింపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేయవద్దని స్పష్టమైన సందేశం ఇవ్వాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. రైతు వేదికలు, ప్యాక్స్‌ల ద్వారా రైతులకు నీటి లభ్యత, వర్షపాతం అంచనాలపై విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి రైతు వాస్తవ పరిస్థితులను తెలుసుకుని పంటలు సాగు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం, జలాశయాల్లో నీటి కొరతపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, వాతావరణం, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజాప్రతినిధులు, రైతులకు సమాచారం అందించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వరద పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద వస్తే వెంటనే నీటిని ఎత్తిపోసేలా పంపింగ్ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని, అప్పటివరకు అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ,సూపర్ ఎల్‌నినో పరిస్థితి వాస్తవమని, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలని అన్నారు. రాష్ట్రంలో 132 లక్షల ఎకరాల సాగు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 55 మాట్లాడుతూ, వాతావరణం, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజాప్రతినిధులు, రైతులకు సమాచారం అందించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వరద పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందన్నారు.జిల్లాలోని నీటి వనరుల పరిస్థితిని పరిశీలించి పంటల వైవిధ్యీకరణను విస్తృతంగా ప్రోత్సహించాలని, ఆయిల్‌పామ్, ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమకు అనుకూల పంటలు, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరంజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో.. జిల్లాలోని నీటి లభ్యత, పంటల సాగు పరిస్థితులను సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న యాదగిరిగుట్ట ట్రస్టు సభ్యులుగా ప్రమాణ స్వీకారోత్సవం...!

**- యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులైన డాక్టర్ లక్ష్మీ నారాయణ లకావత్రికి ఆహ్వాన పత్రిక అందజేత...!!**



**జనగామ, జులై 8 :** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులైన... డాక్టర్ లక్ష్మీ నారాయణ లకావత్ కి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు మర్యాదపూర్వకంగా అందజేశారు. డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి



లక్ష్మీ నారాయణ దంపతులకు అర్చకులు ఆహ్వానం పలికారు.ఈ నెల 11 న యాదగిరి గుట్టలో ప్రమాణ స్వీకారోత్సవం జరగనుంది.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ నారాయణ లకావత్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో...ట్రస్ట్ బోర్డు సభ్యునిగా భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ఎన్నికల్లో గెలుపొంది సత్తా చాటుకోవాలి : మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు

**రాజాపేట, జూలై 9** కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికలు గతంలో మాదిరిగా రైతులతో జరుపుకోవాలని నామినేట్ చేయడం సబబు కాదని బిజెపి మండల నాయకులు మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి సత్తా చాటుకోవాలని, నేరుగా నామినేట్ చేయడం పట్ల ప్రజల్లో కాంగ్రెస్ పై నమ్మకం కోల్పోతుందన్నారు. రైతులతో గెలవలేక నామినేటెడ్ చేస్తున్నారని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే గతంలో మాదిరిగా ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

# సర్కార్ వారి హెయిర్ స్టైల్ - స్కూల్ విద్యార్థులు ఇలాగే కటింగ్ చేయించుకోవాలి

**హైదరాబాద్ :** ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనది. చిన్న వయసు నుంచే బాలలకు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించింది. ఇందులో భాగంగానే పాఠశాల విద్యార్థులకు కేశాలంకరణ(హెయిర్ స్టైల్) విషయంలో సర్కారు నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. విద్యార్థి రూపం వారి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా విద్యాశాఖ వెల్లడించింది.నిబంధనలు ఇలా : విద్యాశాఖ నూతన నిబంధనల ప్రకారం మగ విద్యార్థులు జుత్తును సరళంగా, శుభ్రంగా కత్తిరించుకోవాల్సి ఉంటుంది. వెనుక భాగంలో చక్కగా, శుభ్రంగా హెయిర్?కట్ చేసుకోవాలి. చిన్న కేశాలకు అనుమతి ఉంటుంది. క్రమశిక్షణకు విరుద్ధంగా, వింతగా ఉండే హెయిర్?? స్టైల్?ను ఇకమీదట తరగతి గదులోకి అనుమతించరు. తల్లిదండ్రులు ఈ విషయమై సహకరించాలని పాఠశాలల నిర్వాహకులు కోరుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఒక్క విద్యార్థీ లేని బడుల సంఖ్య



ఈసారి సున్నా. ఇలాంటి బడులు 2022-23లో 1,672, 2023-24లో 2,097 ఉండగా 2024-25 సంవత్సరంలో 2,245కు పెరిగింది. కాగా ఈసారి ఒక్కటీ లేకపోవడం గమనించదగ్గవిషయం. ప్రీప్రైమరీ నుంచి ఇంటర్ వరకు అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు సంబంధించి 2025-26 అకాడమిక్ ఇయర్?లో ఏకీకృత జిల్లా పాఠశాల విద్యా సమాచారం(యూడైస్) గణాంకాలను కేంద్ర విద్యాశాఖ మంగళవారం విడుదల చేసింది.తగ్గిన సింగిల్ టీచర్ పాఠశాలల సంఖ్య : ఈసారి యూడైస్ గణాంకాల్లో జీరో విద్యార్థులున్న పాఠశాలలను చూపరాదని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీటిని తాత్కాలికంగా మూసివేశామనే ఆప్షన్‌ను ఎంచుకుంది. ఈ క్రమంలో విద్యార్థులు ఒక్కరూ లేని పాఠశాలల సంఖ్య సున్నాకు పడిపోయింది. విద్యార్థులు చేరినట్లయితే మళ్లీ వాటిని తెరుస్తారు. 2022-23లో 6,054 సింగిల్ టీచర్ పాఠశాలలు ఉండగా 2023-2024లో 5,895, 2024-25లో 5,001, 2025-26లో 4793కి తగ్గడం విశేషం. పాఠశాలల్లో మౌలిక వసతుల్లో జాతీయ సగటు కంటే రాష్ట్ర పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. రాష్ట్రంలో ప్రీప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో బోధించే ఉపాధ్యాయులు/అధ్యాపకులు 3,70,756 మంది ఉండగా వారిలో అధికశాతం 2,42,377 (65%) మంది మహిళలున్నారు.42,755 విద్యాసంస్థల్లో 76.76 లక్షల మంది విద్యార్థులున్నారు. అంటే ఒక్కో దాంట్లో విద్యార్థుల సగటు 184. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రానికి 13వ స్థానం.మొత్తం విద్యార్థుల్లో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటున్నది కేవలం 26.52 లక్షల మందే. ఎయిడెడ్ పాఠశాలల్లో 69,651 మంది ఉండగా పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో 49.52 లక్షల మంది చదువుతున్నారు. మంది ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్?లో చదువుకుంటున్నారు.

# 'కేసీఆర్ నాయకత్వంలో సిరుల గనిగా సింగరేణి

**హైదరాబాద్ :** సింగరేణిలో రాష్ట్రప్రభుత్వం వాటా 51 శాతం.. కేంద్ర ప్రభుత్వ వాటా 49 శాతం ఉందని.. బీజెపి , కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగ రేణిని నిర్వీర్యం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వం లో సింగరేణిని లాభాల బాట పట్టించాం.. సింగరేణిలో కారుణ్య నియామకాలను కేసీఆర్ ఇచ్చారు.. జీవో 76 క్రింద వేలాది కుటుంబాలకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు.థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో కేసీఆర్ కృషి ఉంది. గనుల వేలానికి సంబంధించిన ఎంఎంటీఆర్ బిల్లును నేను ఎంపీగా వ్యతిరేకించా..బీఆర్ఎస్ ఆ చట్టానికి వ్యతిరేకంగా లోక్‌సభ నుంచి వాకౌట్ చేసింది.. సింగరేణిని వేలం పాట పెడితే సింగరేణి నష్ట పోతుందని ఆనాడే రాజ్యసభలో మా పార్టీ తరపున ఆనాడు కేశవరావు మాట్లాడిండు. సింగరేణి బొగ్గు బావులను వేలం వేయొద్దని ప్రధాని మోడీకి కేసీఆర్ లేఖ



రాశారు. కేసీఆర్ నాయకత్వంలో సింగరేణిని సిరుల గనిగా ఉంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణిలో కుంభకోణాలకు అడ్డాగా మారిపోయిందని ఆరోపించారు.సైట్ విజిట్ సర్టిఫికెట్ తో నాదీ టెండర్ లో కుంభకోణం చేశారు. 42 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు 16 వందల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో సింగరేణిలో మొత్తం 16 వేల కోట్ల కుంభ కోణాలు జరిగాయన్నారు. మా నాయకుడు హరీష్ రావు బొగ్గు నిల్వల చూసేందుకు వెళ్తే పోలీసులు అడ్డుకున్నారు.


# ఈనెల 11న యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డ్ ప్రమాణ స్వీకారం



**యాదగిరిగుట్ట :** ఈనెల 11న యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో భవాని శంకర్) వెల్లడించారు. గురువారం ఈవో కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తిరుమల తరహాలో ఆలయంలోని బంగారు వాకిలి వద్ద ఉదయం 11 .37 గంటలకు ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. అనంతరం ప్రెసిడెంట్ సూట్‌లో ట్రస్ట్ బోర్డ్ మొదటి సమావేశం జరుగుతుందని వివరించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్‌గా ఎం సత్యనారాయణ రెడ్డి , మరో ముగ్గురు సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యుల ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి మీడియాకు అనుమతి లేదన్నారు. స్వీకారో త్సవం నిరాడంబరంగానే కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులకు ఎవరికి ఆహ్వానం అందజేయలేదని ఈవో వెల్లడించారు. ఒకవైపు దేవస్థానం అధికారులు ఆహ్వాన పత్రికను వీఐపీలకు అందజేస్తూనే మరోవైపు ఎవరికి ఆహ్వానం లేదనడంపై విచిత్రంగా ఉందని స్థానికులు ఆరోపించారు.

# తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సర్ సర్వే - ఈ నెల 24వ తేదీలోపు ఎన్యూమరేషన్ పత్రాలు

**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సర్ సర్వే కొనసాగుతోంది. ఎన్యూమరేషన్ ఫారాలను ఈ నెల 24వ తేదీలోపు నింపి బీఎల్‌వోలకు (బూత్ లెవల్ అధికారులు) అందించకపోతే ఓటర్ల జాబి తాలో పేర్లు ఉండవని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ శిక్షణ నోడల్ ఆఫీసర్ చెన్నయ్య స్పష్టం చేశారు. ఎన్యూమరేషన్ పత్రం ఇవ్వకపోయినట్లయితే ముసాయిదా జాబితా ప్రకటించిన ఈ నెల 31వ తేదీ తర్వాత ఫారం-6 ద్వారా కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు. ఈటీవీ-ఈటీవీ భారత్? ఆధ్వర్యంలో బుధవారం చెన్నయ్యతో ఫోన్-ఇన్ కార్యక్రమం జరిగింది. ఇందులో పలువురు తమ సందేహాలు వ్యక్తం చేయగా, చెన్నయ్య ఇలా సమాధానాలు ఇచ్చారు.ఎన్యూమరేషన్ ఫారం అందనట్లయితే ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్‌లో మీ పోలింగ్ బూత్‌కు సంబంధించిన బీఎల్‌వో నంబరుకు కాల్ చేస్తే ఎన్యూమరేషన్ పత్రం తీసుకొచ్చి ఇస్తారు. బీఎల్‌వోలు స్పందించనట్లయితే ఈఆర్వో నంబరుకు ఫిర్యాదు చేయొచ్చు.ఎస్ఐఆర్-2002 సర్వేలో ఓటు ఉన్నవారు మొదటి బాక్సు కాలంలో



నింపాల్సి ఉంటుంది. 2002లో ఓటు లేనివారు వారి తండ్రి, తల్లి, తాత, నాయనమ్మల్లో ఒకరిది ఎస్ఐఆర్-2002 వివరాలను రెండో బాక్సు కాలంలో నింపాల్సి ఉంటుంది. ఈ రెండు వివరాలూ తెలియని వారు మూడో బాక్సు కాలమ్ పూరించాలి.ఈ నెల 31వ తేదీ తర్వాత ముసాయిదా నోటిఫికేషన్ సమయంలో అడ్రస్? మార్పు కోసం ఫారం-8 నింపి, ప్రస్తుతం నివాసం ఉంటున్న ప్రాంత ఈఆర్వోకు సమర్పించవచ్చు.ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ)-2002లో పాత జిల్లాలు, నియోజకవర్గాలే వస్తాయి. ఆ వివరాలే నింపాల్సి ఉంటుంది. రాష్ట్రం కాలంలో ఏపీ ఉంటుంది. పొరపాటున తెలంగాణ అని రాసినప్పటికీ ఇబ్బందేమీ లేదు.విదేశీ పౌరసత్వం ఉన్నట్లయితే ఇక్కడ ఎన్యూమరేషన్ పత్రం నిం పొద్దు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఓటు ఉంటే ఏదైనా ఒక ప్రాంతంలో మాత్రమే ఎంచుకోవావాల్సి ఉంటు ంది. రెండుచోట్లా ఇచ్చినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుం టామని ఈసీ అధికారులు హెచ్చరించారు. ఎన్యూమరేషన్ పత్రాలతో కలిపి ఎలాంటి ధ్రువపత్రాలు ఇవ్వాల్సిన పని లేదు. మీ పత్రంపై అనుమానాలున్నట్లయితే ఈఆర్వో నోటీసులు అందిస్తారు. ఆ సమయంలో అధికారులు అడిగిన డాక్యుమెంట్లు సమర్పిస్తే సరిపోతుంది.ఇలా చేయొచ్చు : ముందుగా గూగుల్‌లోకి వెళ్లి ఒశీవతీం.వఎఱ.స్త్రశీఇ.అఅ అనే వెబ్‌సైట్‌ను సందర్శించాలి. తొలిసారి వెబ్?సైట్?ను సందర్శిస్తున్నట్లయితే లాగిన్ కోసం అందులో సెల్?ఫోన్ నంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే ఫోన్ నంబర్‌కు ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్) వస్తుంది. దాని ద్వారా పోర్టల్‌లోకి లాగిన్ కావాల్సి ఉంటుంది. అనంతరం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అనే పేరుతో ఫిల్ ఎన్యూమరేషన్ ఫారం అనే పేరుతో ఉన్న లింక్?పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత రాష్ట్రాన్ని ఎంపిక చేస్తే కుడి వైపు మరో ఆప్షన్ కనిపిస్తుంది. అందులో ఓటర్ కార్డు సంఖ్యను ఎంటర్ చేయాలి. తర్వాత మరో ఆప్షన్ తెరపైకి వస్తుంది. అందులో ఎంటరైన మొబైల్? నంబర్?కు ఎంటర్ చేస్తే మరో ఓటీపీ వస్తుంది.తెలంగాణ రాష్ట్రంలో చివరగా 2002లో సమగ్ర ఓటరు జాబితాను(ఎస్?ఆర్?ఐ) తయారు చేశారు. ఆ సమయంలో ఉన్న కుటుంబీకులు తండ్రి లేదా తల్లి ఓటరు ఐడీ ద్వారా కనెక్ట్ చేయాల్సి ఉంటుంది. తల్లిదండ్రుల ఓటరు గుర్తింపు ఆప్షన్‌ను కల్పించారు. వారి 2002లోని ఓటరు కార్డు కావాలంటే వెళ్లి చూసుకోవచ్చు.
ఒకవేళ నియోజకవర్గం మారినా, వేరే జిల్లాలో ఉన్నా ఎంపిక చేసుకునే అవకాశాన్ని కూడా ఈసీ అధికారులు కల్పించారు. దీంతో ప్రక్రియ పూర్తవుతుంది.

# ఆగస్టు 15లోపు ఈ ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తాం హైకోర్టుకు వివరించిన ప్రభుత్వం

**హైదరాబాద్ :**ఆగస్టు 15వ తేదీలోపు ఈ ఏడాదికి సంబంధి ంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తామని ప్రభు త్వం హైకోర్టుకు తెలిపింది. 2, 3, 4వ సంవత్సరం విద్యార్థులకూ ఫీజు చెల్లిస్తామని పేర్కొంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై హైకోర్టు లో విచారణ జరిగింది. ప్రభుత్వం ఫీజు రీయి ంబర్స్‌మెంట్ చెల్లించడం లేదంటూ పలు ఇంజినీరింగ్ కళాశాలలు హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.ప్రభుత్వ ప్రతిపాదన వ్యతిరేకించిన కళాశాలలు : ఫీజు రీయింబర్స్‌మె ంట్‌పై హైకోర్టులో విచారణ సందర్భంగా ప్రభుత్వ ప్రతిపాదనను పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వ్యతిరేకించారు. కొన్నేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఆ బకాయిలు దాదాపు రూ.10 వేల కోట్లు ఉంటుందన్నారు. 2023 నుంచి ఉన్న పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు డిమాండ్ చేశాయి. తర్వాత కొంత గడువుతో మిగతా బకాయిలు చెల్లించేలా చూడాలని హైకోర్టును కోరారు. గత విచారణలో జీవో9లో నాలుగు నిబంధనలపై




షరతు విధించింది. అందులో కొన్ని నిబంధలపై విధించిన స్టే ఎత్తివేయాలని ప్రభుత్వం హైకోర్టుకు విజ్ఞప్తి చేసింది. స్టే వల్ల కొత్తగా చేరిన విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది.అసలేం జరిగిందంటే? : ఇంజినీరింగ్ ప్రవేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఇటీవల ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకపోవడంతోపాటు, ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఫీజులను విద్యార్థుల అకౌంట్లలో వేస్తామంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవాలు చేస్తూ పలు కళాశాలలు పిటిషన్‌లు దాఖలు చేశాయి. వీటిపై విచారణ చేపట్టిన హైకోర్టు విద్యార్థుల నుంచి కళాశాలలు ఫీజులు వసూలు చేసుకోవచ్చంటూ జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను తొలగించాలని కోరుతూ ప్రభుత్వం పిటిషన్?ను దాఖలు చేసింది. వీటిపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి బుధవారం మరోసారి విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయవద్దంటూనే గడువు కోరుతున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఫీజులు విద్యార్థుల అకౌంట్లలో జమయ్యాక వారు చెల్లించకపోతే బకాయిల బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందో లేదో చెప్పాలని వారు ప్రశ్నించారు. చెల్లించకపోతే బకాయిల బాధ్యతను ప్రభుత్వం రూ.2,800 కోట్ల బకాయి ఉండగా రూ.250 కోట్లు మాత్రమే కేటాయింపు చేశారని పేర్కొన్నారు. గత బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారన్నదానిపై స్పష్టత ఇవ్వడం లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది శ్రీరఘురాం వాదనలు వినిపిస్తూ అడ్మిషన్లు ఈనెల 10 నుంచి ప్రారంభం కానున్నాయన్నారు. కాలేజీలు నిరాకరిస్తున్నాయని హైకోర్టుకు వివరించారు. మధ్యంతర ఉత్తర్వుల కారణంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు ఫీజులు చెల్లించలేక నష్టపోయే ప్రమాదం ఉందని వాదనలు వినిపించారు.

# మండలి చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సీఎస్ సంజయ్ జాజు



**హైదరాబాద్ :**
తెలంగాణ నూతన సీఎస్ సంజయ్ జాజు (గురువారంతెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ) ని, శాసన సభాపతి గడ్డం (ప్రసాద్ కుమార్) ను వారివారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మండలి చైర్మన్‌కు, అసెంబ్లీ స్పీకర్‌కు సీఎస్ పుష్పగుచ్ఛం అందజేసి ,శాలువాతో సత్కరిం చారు. అనంతరం వారు సీఎస్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సెక్రెటరీ డాక్టర్ నరసింహా చార్యులు , వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య పాల్గొన్నారు.

# రాజ్యసభ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా వద్దిరాజు నియామకం



**హైదరాబాద్ :** రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ) ఫ్లోర్ లీడర్ గా నియమితులయ్యారు. రాజ్యసభ సభ్యుడుగా, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కేఆర్ సురేష్ రెడ్డి పదవీకాలం ముగియడంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ పట్ల తెలంగాణ మున్నూరు కాపు సంఘం నాయకులు పార్టీ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వద్దిరాజు నియామకం బీసీల, తెలంగాణ హక్కుల సాధనలో కీలకంగా మారుతారని సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ అన్నారు.వద్దిరాజు రవిచంద్ర సేవలను గుర్తించి కీలకమైన బాధలు అప్పగించిన కేసీఆర్‌కు మున్నూరు కాపు సమాజం కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన రాజ్యాంగపరమైన హక్కుల సాధనలో వద్దిరాజు కృషి మరింత పెరగడానికి అవకాశం దక్కిందని పేర్కొన్నారు.

# ఈనెల 14న మీనాక్షి నటరాజన్‌ను కలుస్తా

**హైదరాబాద్:** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య వివాదం ముదురుతోంది. దేవాదాయ శాఖతో పాటు జిల్లా రాజకీయాల్లో కడియం జోక్యం చేసుకోవడంపై మంత్రి సురేఖ సీరియస్‌గా ఉన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి ఫిర్యాదు కూడా చేశారు. ఈ వివాదంపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మంత్రి కొండా తాజాగా మాట్లాడారు.ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను మంత్రి సురేఖ వెల్లడించారు. తాను, తన భర్త ఇద్దరం కలిసి ఎమ్మెల్యే



కడియం శ్రీహరి ఇంటికి వెళ్లినట్లు సురేఖ వెల్లడించారు. అయితే, ఆయన తీరు చూస్తుంటే వివాదాన్ని పరిష్కరించడం, కలిసిపోవడం ఇష్టం లేనట్లుగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఇంట్లో ఉన్న తనను బయటకు రప్పించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై ఈ నెల 14న తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలుస్తానని మంత్రి వెల్లడించారు.మంత్రి చేయాల్సిన పనులు కడియం చేస్తానంటే ఎలా? అంటూ ఈ సందర్భంగా కొండా సురేఖ ప్రశ్నించారు. అధికారులను మూడు నెలలుగా కడియం ఒత్తిడి చేస్తున్నారని, అందువల్లే సమావేశంలో పాల్గొనాల్సి వచ్చిందని అధికారులు చెప్పారన్నారు. ఈ విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్‌కు తన బాధ చెప్పుకున్నానని వెల్లడించారు. అన్ని విషయాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని వారిద్దరూ హామీ ఇచ్చారని తెలిపారు. తన జీవితమంతా ముళ్లబాటేనని ఈ సందర్భంగా మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు అయోధ్య రామమందిరం విరాళాల వ్యవహారంపైనా మంత్రి సురేఖ స్పందించారు. అయోధ్యలో శ్రీరాముడి పేరు చెప్పి దోచుకున్న వారిని ఆయనే శిక్షిస్తాడని ఆమె చెప్పారు.

# వర్షంలో 12 గంటలపాటు ఏకబిగిన చిరు షూటింగ్

## మైసా కోసం అండర్ వాటర్‌లో రష్మిక సాహసం



ప్రేక్షకులను అలరించడం కోసం నటీనటులు ఎంత కష్టాన్నైనా భరిస్తారు. పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా తీసుకుంటారు. ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో చిరంజీవి హీరోగా రానున్న మెగా 158 ఒకటైతే.. రష్మిక ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'మైసా' మరొకటి. ఈ చిత్రాల కోసం అటు చిరు.. ఇటు రష్మిక ఎంతో కష్టపడుతున్నారు. తాజాగా ఈ రెండు సినిమాల అప్‌డేట్స్‌ను ఆయా చిత్రబృందాలు పంచుకున్నాయి. మెగా 158లో వర్షంలో సీక్వెన్స్ కోసం చిరంజీవి 12 గంటలు ఏకధాటిగా షూటింగ్ చేయగా.. 'మైసా' కోసం రష్మిక అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో మెగా158 (వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన ఓ భారీ సెట్‌లో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఉదయం 4 గంటలకు వ్యాయామంతో తన రోజును ప్రారంభించే చిరంజీవి నిబద్ధత చూసి మా చిత్రబృందం ఆశ్చర్యపోయింది. అత్యంత కఠినమైన యాక్షన్ సన్నివేశాలను షూట్ చేయడం కోసం 12 గంటలు పట్టింది. వర్షంలో ఉండే ఈ సన్నివేశాన్ని చిరు ఎంతో కష్టపడి పూర్తి చేశారు. అందుకే ఆయన మెగాస్టార్ అయ్యారు అని టీమ్ పోస్ట్ చేసింది.'మైసా' కోసం మునుపెన్నడూ లేనివిధంగా రష్మిక శ్రమిస్తున్నారని దర్శకుడు రవీంద్ర పుల్లె తెలిపిన విషయం తెలిసిందే. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతోన్న ఈ చిత్రంలో ఆమె.. గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం సవాలుతో కూడిన స్టంట్స్ చేసిన నటి.. తాజాగా అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. సినిమాలో ఈ సన్నివేశం చాలా ఆసక్తిగా ఉంటుందని టీమ్ వెల్లడించింది. ఈ చిత్రం కోసం అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ కెచా ఖంపక్డీ ఆధ్వర్యంలో రష్మిక శిక్షణ పొందారు.

# మరో సస్పెన్స్ థ్రిల్లర్... వదల




సీనియర్ నటుడు జగపతిబాబు ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న సైకలాజికల్ థ్రిల్లర్ 'వదల' విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం ఈ నెల 17వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుండగా, ప్రస్తుతం చిత్ర బృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. ఈ చిత్రంలో లయ కథానాయికగా నటించగా, హృతిక శ్రీనివాస్ అత్యంత కీలక పాత్రలో కనిపించనున్నారు. కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ట్రైలర్‌ను గమనిస్తే, మొదట ఒక సాధారణ కుటుంబ కథలా సినిమా ప్రారంభమవుతుంది. ఇరవై ఏళ్లుగా సంతోషకరమైన దాంపత్య జీవితాన్ని గడుపుతున్న దంపతులుగా జగపతిబాబు, లయ కనిపిస్తారు. ఒకరిపై ఒకరికి అపారమైన ప్రేమ, ఆప్యాయతతో జీవిస్తున్న వారి జీవితంలోకి అనూహ్యంగా ఓ యువతి ప్రవేశించడం కథను పూర్తిగా మలుపుతిప్పుతుంది. పక్కింటికి వచ్చిన ఆ యువతి జగపతిబాబు పాత్రపై ప్రమాదకరమైన స్థాయిలో మోజు పెంచుకోవడం, క్రమంగా అది వ్యామోహంగా మారడం ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. అదే సమయంలో లయ పాత్రకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులు రావడం, కుటుంబంపై ముప్పు పెరగడం కథలోని సస్పెన్స్‌ను మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో కుటుంబాన్ని కాపాడుకోవడానికి పోరాడే వ్యక్తిగా జగపతిబాబు కనిపిస్తున్నారు. కుటుంబ బాధ్యతలు, అనుకోని ప్రమాదం మధ్య చిక్కుకున్న వ్యక్తి పాత్రలో ఆయన నటన ట్రైలర్‌లోనే ఆకట్టుకుంటోంది. లయ కూడా సహజమైన నటనతో కుటుంబ భావోద్వేగాలను బలంగా ఆవిష్కరించినట్లు కనిపిస్తోంది. మరోవైపు హృతిక శ్రీనివాస్ పోషించిన పాత్ర ట్రైలర్‌కే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆమె హావభావాలు, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ మరోసారి థ్రిల్లర్ జానర్‌పై తన పట్టు చూపించినట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. కథలో ఎక్కడా సస్పెన్స్ తగ్గకుండా, అదే సమయంలో కుటుంబ భావోద్వేగాలను కూడా సమతుల్యంగా చూపించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆ యువతి అసలు ఉద్దేశం ఏమిటి? ఆమె జగపతిబాబు జీవితంలోకి ఎందుకు వచ్చింది? ఈ సంఘటనల వెనుక అసలు నిజం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలనే ఆసక్తిని ట్రైలర్ చివరి వరకు కొనసాగిస్తుంది. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ చోటా కె. నాయుడు అందించిన విజువల్స్ థ్రిల్లర్ మూడ్‌ను మరింత బలపరిచాయి. డార్క్ టోన్స్, విజువల్ ఫ్రేమింగ్ కథలోని ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. సంగీత దర్శకుడు కార్తీక్ కోడకండ్ల అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రతి సన్నివేశానికి అదనపు థ్రిల్‌ను జోడించింది.

-----

# సింపుల్ శారీలో కయాదు స్టన్నింగ్ లుక్



నటి, మోడల్ కయాదు లోహార్ తన సహజమైన అందం, అమాయకమైన చిరునవ్వుతో యూత్‌ను ఎంతగానో ఆకట్టుకుంటోంది. 'ఏం అందంరా బాబు.. సింపుల్‌గా చూసినా మతిపోతోంది' అనేలా కయాదు తాజాగా దిగిన ఫోటోషూట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. జూలై 10న విడుదల కాబోతున్న తన కొత్త సినిమా ప్రమోషన్స్ కోసం ఈ బ్యూటీ ధరించిన మోడ్రన్ స్కై బ్లూ డ్రెస్ ఫ్యాన్స్ గుండెల్లో మంటలు రేపుతోంది. ట్రెడిషనల్ శారీ లుక్‌కు మోడ్రన్ టచ్ ఇస్తూ కయాదు చేసిన ఈ గ్లామర్ విందు ప్రస్తుతం సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఆ వివరాలు చూద్దాం. స్కై-బ్లూ లుక్‌లో మెరిసిపోయిన కయాదు: ప్రముఖ డిజైనర్ బ్రాండ్ 'జెనోరా అఫీషియల్' రూపొందించిన కస్టమ్ మేడ్ స్కై-బ్లూ కలర్ మోడ్రన్ డ్రేప్ శారీ లుక్‌లో కయాదు లోహార్ దేవకన్యలా మెరిసిపోయింది. లాంగ్ స్లీవ్స్ ఉన్న మెష్ షీర్ బ్లౌజ్, దానికి మ్యాచింగ్‌గా ఉన్న ఫ్లోర్ లెంత్ డ్రేప్డ్ స్కర్ట్ స్టైల్ శారీలో ఈ చిన్నది స్టన్నింగ్ పోజులు ఇచ్చింది. ఇక స్టైలిస్ట్ ఇనాజ్ ఫర్హాన్ ఆధ్వర్యంలో అట్రాంగి డిజైన్స్ జ్యువెలరీ పెట్టుకుని కయాదు చేసిన ఈ ఫోటోషూట్ చూసి కుర్రకారు అవాక్కవుతున్నారు.అందాల ముద్దుగుమ్మ కయాదు లోహార్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం కలబోసిన ఈ బ్యూటీ మొదట మోడలింగ్‌లో రాణించింది. ఆ తర్వాత కన్నడ చిత్రం 'ముగిల్‌పేట్'తో హీరోయిన్‌గా వెండితెరకు ఎంట్రీ ఇచ్చింది. ఇక మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకున్న ఈ చిన్నది, ఆ తర్వాత తెలుగులో 'అల్లూరి' సినిమాలో నటించి మెప్పించింది. ఇక 'డ్రాగన్' మూవీతో యూత్ లేటెస్ట్ క్రష్‌గా మారిపోయింది. 'హృదయం మురళి' ప్రమోషన్స్ హడావిడి: అథర్వా మురళి హీరోగా నటిస్తున్న 'ఇదయం మురళి' (తెలుగులో 'హృదయం మురళి') సినిమాలో కయాదు లోహార్ ప్రధాన కథానాయికగా నటించింది. ఈ సినిమాలో మరో హీరోయిన్‌గా ప్రీతి ముఖుందన్ నటిస్తుండగా, నిహారిక ఎన్‌ఎమ్ కీలక పాత్రలో కనిపిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగానే కయాదు ఈ రేంజ్‌లో గ్లామర్ తడాఖా చూపించి సినిమాపై అందరిలోనూ ఆసక్తిని పెంచేసింది. జూలై 10న గ్రాండ్ రిలీజ్: మంచి అంచనాలు ఉన్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ చిత్రం జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. ముఖ్యంగా తెలుగులో ఈ చిత్రాన్ని టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ 'మైత్రీ మూవీ మేకర్స్' విడుదల చేస్తుండటంతో సినిమాపై మంచి హైప్ క్రియేట్ అయ్యింది. ాశ్రీంశీ =ఖుఃు - సెన్సార్ బోర్డ్ ఇబ్బందుల్లో సినిమాలు! ఎలాంటి లుక్‌లో ఉన్నా తన సహజమైన నవ్వుతో, అందంతో మాయ చేయడం కయాదు లోహార్‌కే చెల్లింది. ఈ సింపుల్ అండ్ స్టైలిష్ స్కై-బ్లూ లుక్‌తో తనేంటో మరోసారి ప్రూవ్ చేసుకుంది. జూలై 10న రాబోతున్న 'హృదయం మురళి' సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో మరియు కయాదుకు ఎలాంటి బ్రేక్ ఇస్తుందో చూడాలి!

# జన నాయగన్ విడుదలకు సిద్ధం



విజయ్ 'జన నాయగన్' కోసం అభిమానులు ఎన్నో నెలల నుంచి ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. సెన్సార్ సర్టిఫికెట్ ఆలస్యం కారణంగా నిలిచిపోయిన ఈ చిత్రం.. ఈ నెలలోనే విడుదల కావడం దాదాపు ఖాయంగానే కన్పిస్తోంది. దీనిపై కెనడా డిస్ట్రిబ్యూటర్ హింట్ ఇవ్వడంతో మరోసారి విడుదల తేదీపై చర్చ మొదలైంది. కెనడాకు చెందిన ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ యార్క్ సినిమాస్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేసింది. 'ఎట్టకేలకు మన దళపతి విజయ్ 'జన నాయగన్' సినిమాతో వెండితెరపై మెరిసేందుకు సిద్ధమయ్యారు. జులై 24 నుంచి కెనడాలో యార్క్ సినిమాస్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేస్తోంది' అంటూ ఓ పోస్టర్ పంచుకుంది. త్వరలోనే టికెట్ బుకింగ్స్ కూడా ఓపెన్ అవుతాయని తన పోస్ట్‌లో తెలిపింది. దీంతో ఈ తేదీకి రావడం దాదాపుగా ఖాయమైనట్లు తెలుస్తోంది. ఇక, దీనికి ఒక రోజు ముందుగానే భారత్‌లోనూ విడుదలయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. సెన్సార్ బోర్డు సూచించిన మార్పులకు చిత్రబృందం అంగీకరించింది. రెండు రోజుల్లో సెన్సార్ సర్టిఫికెట్ వస్తుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పనులు పూర్తికాగానే చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లకు జులై 24 విడుదలకు సిద్ధంగా ఉండాలని ఇప్పటికే సమాచారం అందినట్లు తెలుస్తోంది.


-----

# అఖిల్ ఈసారి హిట్ పక్కా అంటున్న ఫ్యాన్స్!



అఖిల్ తన కెరియర్ ను మొదలుపెట్టి చాలాకాలమే అయింది. అయితే అఖిల్ పై అభిమానులు పెట్టుకున్న అంచలనాలను గత సినిమాలు అందుకోలేకపోయాయి. అఖిల్ మంచి అందగాడు. డాన్స్ .. ఫైట్స్ లోను అఖిల్ కి వంక బెట్టడానికి లేదు. నటన పరంగా కూడా మంచి మార్కులే సంపాదించుకున్నాడు. అయితే అఖిల్ కి తగిన హిట్ మాత్రం ఇంకా ఆయనను వరించలేదనే చెప్పాలి. ఆ సమయం కోసమే ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖిల్ చేసిన సినిమానే 'లెనిన్'. సూర్యదేవర నాగవంశీ - నాగార్జున కలిసి నిర్మించిన సినిమా ఇది. మురళీ కిశోర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, రేపు థియేటర్లకు రానుంది. ఈ సినిమా నుంచి వదిలిన సాంగ్స్ కీ .. ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అఖిల్ - భాగ్యశ్రీ బోర్సే జోడీ మార్కులు కొట్టేసింది. ఇంతవరకూ అఖిల్ చేసిన పాత్రలకు పూర్తి డిఫరెంట్ గా ఉండే పాత్ర కావడం, ఈ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. రామాపురం - భారతం మిట్ట అనే రెండు గ్రామాల మధ్య నడిచే కథ ఇది. ఆ గ్రామాలకు చెందిన ఇద్దరు ప్రేమికుల చుట్టూ పరిగెత్తే కథ ఇది. గ్రామీణ రాజకీయాలు .. అక్కడ ప్రతి ఏడాది జరిగే జాతర ప్రధానంగా ఈ కథ కొనసాగుతుంది. లవ్ .. యాక్షన్ .. ఎమోషన్స్ ఈ కథలో బలంగా కనిపిస్తున్నాయి. విలేజ్ బ్యాక్ గ్రౌండ్ లో గతంలో నాగార్జున చేసిన సినిమాలు భారీ విజయాలను అందుకున్నాయి. అలాగే అఖిల్ కి కూడా ఈ సినిమా భారీ విజయాన్ని సాధించి పెడుతుందనేది ఫ్యాన్స్ బలంగా చెబుతున్న మాట.

# నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చేసిన పెద్ది




రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'పెద్ది' నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, థియేటర్ వెర్షన్ కంటే ఓటీటీలో కొన్ని సీన్స్ యాడ్ చేశారు. రన్‌టైం కారణంగా కట్ చేసిన సన్నివేశాలను, థియేటర్‌లో విడుదలైయ్యాక తొలగించిన సీన్స్‌ను కూడా ఇందులో యాడ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో అభిమానులు ఖుష్ అవుతున్నారు. తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి వచ్చింది. కథేంటంటే.. విజయనగరం జిల్లాలోని కొండ కింద ఊరు అది. వందల మంది జీవనం సాగిస్తున్నా.. ప్రభుత్వ రికార్డుల్లో ఆ ఊరికి గుర్తింపు లేదు. అందుకే ఆ ఊరు అన్నా, అక్కడి నుంచి వచ్చిన మనుషులన్నా అందరికీ చిన్న చూపు. ఆ ఊళ్లో పుట్టి పెరిగిన వాడే పెద్ది (రామ్‌చరణ్). రోజూ విజయనగరం వెళ్లి కూలి పనులు చేస్తాడు. పేరుకి కూలీ అయినా క్రికెట్‌లో మాత్రం రాటుదేలిన ఆటగాడు. అందుకే విజయనగరం, బొబ్బిలి క్రికెట్ జట్లు వేలంలో పెద్దిని కొనేందుకు పోటీపడుతుంటాయి. ఆరు బంతులకు ఆరు సిక్సర్లు కొట్టగలిగిన మొనగాడైన పెద్దిని అంతా ఆట కూలీ అని పిలుస్తుంటారు. అలాంటి పెద్ది క్రికెట్‌ని వదిలి కుస్తీ క్రీడాకారుడిగా ఎందుకు మారాల్సి వచ్చింది? ఈ కథలో అచ్చియమ్మ (జాన్వీ కపూర్) ఎవరు?తన గ్రామం కోసం పెద్ది ఏం చేశాడు? అన్నదే సినిమా కథ.